5. శరణుజొొచ్చు నందరకును – దురిత మెంచక – ఘోర – మరణ బాధలెల్ల దీర్చి– పరమొసంగును – స్థిర – వరము లిచ్చును ॥యేసు భక్త॥

6. లోక భోగముల మదిన్ని – రాకరింతము – ప్రభు – రాక కెదురు జూడ మన – మేక మౌదము – ఇపుడె యేక మౌదము ॥యేసు భక్త॥

– డేవిడ్ లైటన్

## 435 మన బంధువులు

రా – నవరోజు తా–ఆది

యెహోవా మా తండ్రి గాఁడ – యేసుఁడు మా యన్న గాఁడ = మహిమ గల శుద్ధాత్మ యిట్టి – వరుసఁ దెలిపెం గద మాతోడ ॥యెహోవా॥

1. మోక్ష నగరు మా పుట్టిల్లు – ముఖ్య దూతల్ మా స్నేహితులు = సాక్షాత్కారమై యున్నపుడు – లక్ష్యపెట్ట మిహ బాధలకు ॥యెహోవా॥

2. అబ్రాహాము దావీదు మొదలై – నట్టి వర భక్తాగ్రేసరులే = శుభ్రముగ మా చుట్టా లైనన్ – హర్షమిఁక మా కేమి కొదువ ॥యెహోవా॥

3. పేతు రాది సకలాపోస్తుల్ – పేర్మిగల మా నిజ కూటస్థుల్ = [1]ఖ్యాతి సభలో మే మున్నప్పుడు – ఘనతలిక మాకేమి వెలితి ॥యెహోవా॥

4. తనువు బలిపెట్టెను మా యన్న – తప్పు ల్విడఁ గొట్టెను మా తండ్రి = మనసులో సాక్ష్యమిట్లున్న – మనుజు లెట్లన్నను మా కేమి ॥యెహోవా॥

5. పరమ విభు జీవగ్రంథములోఁ – బ్రభుని రక్తాక్షరముద్రితమె = చిరముగా నుండు మా పేరు – చెఱుపు బెట్టెదువా రింకెవరు ॥యెహోవా॥

6. కరములతో నంట రాని – కన్నులకు గోచరము గాని = పరమ ఫలముల్ మా కున్నపుడు – సరకు గొన మిక్కడి లేములకు ॥యెహోవా॥

– పురుషోత్తము చౌదరి

[1]ప్రసిద్ధికెక్కిన



## 436 *In the secret of His Presence*

1. నీదు సన్ని ధానమందు
ఓ నా యేసురక్షకా
నాదు నాత్మ చేరి యందు
నెంత తృప్తి పొందును
ఎంత శ్రేష్ఠమైన బోధ
నేను నేర్చుకొందును
నీతి మార్గమందు నడ్వ
నెంత ధైర్య మొందుదున్!

2. లోక ధనాపేక్షయైన
నన్ను మోసపుచ్చుదు
ఇహ దుఃఖబాధ లెన
నన్ను భయపర్చవు
నా విరోధియైన సాతాన్
నన్ను వెంబడించినన్
నీదు సన్నిధానమందు
యేసు నన్ను దాఁగనీ.

3. యేసు శరణంబువల్ల
కల్గు మధురంబును
నీవు రుచిచూడ వాంఛ
నీకుఁ గల్గి యున్నదా?
యేసు శరణంబుఁ జొచ్చు
మిది నీకు లాభము
ఆయన స్వరూప మిట్లు
నీకుఁ గూడఁ గల్గును.

–హెలెన్ లక్ష్మి గోరె
అను : జేకబ్ చేంబర్లేన్

# పరిశుద్ధత

## 437 పరిశుద్ధత కొరకు ప్రార్థించుట

రా – రేగుప్తి (చాయ : నా యేసునాధా – ననఁ జూడవే) తా–అట

1. రమ్ము శ్రీ యేసూ – సమ్మతి నాదు – మనమున నిలువ = నిమ్ము నా పెదవుల – నీతి అగ్నిచే నంటఁ – గ్రమ్మర నా నత్తి – వదలి నీ కృపఁ బొంద ॥రమ్ము॥

2. నిన్ను స్తుతింతు – నీ కృప నెపుడు – నెన్ని కీర్తింతుఁ = బన్నుగ నీ కృప ని – న్నెన్నఁ డెరుఁగని నరుల – కన్న యేసన్నా నీ – ధన్య రుధిరమె చాలు ॥రమ్ము॥

3. తరమె యెన్నఁగను –దత్కృపను భూ – నభముల నైనన్ = నిరతము నీ ప్రేమ – నీతి పరిమితిచే – ధరఁ దేజో వాసులకుఁ – గలిగించుఁ – గడు వింత ॥రమ్ము॥